


# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

**నిజామాబాద్**

**కామారెడ్డి**

మంగళవారం 9 సెప్టెంబర్ 2025 7 పేజీలు



# శారీరక మానసిక ఆరోగ్యానికి.. నడక



## - నడకపై ప్రజల్లో పెరిగిన ఆసక్తి


సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి


నడక అనేది ఒక సహజమైన చర్య.... ప్రజలకు ఎలాంటి ఖర్చు లేని వ్యాయామం.... నడకతో శారీరక మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు. ఈ కారణంగా ప్రస్తుత యాంత్రిక సమాజంలో నడకపై ప్రజలకు ఆసక్తి పెరిగింది. గతంలో నడక కేవలం క్రీడాకారులు... బరువు తగ్గాలనుకునే వారు మాత్రమే ముందుకు వచ్చి చేసేవారు. గతంలో తిండి లేని వారు తిరిగితే... తిన్నది అరగక తిరిగే వాళ్ళు కొందరు ఉండేవారు. ప్రస్తుత సమాజంలో నడక ప్రతి ఒక్కరికి అవసరంగా మారింది. తినే తిండి ప్రతి మనిషి ఆరోగ్య పరిస్థితిలో మార్పు తీసుకురావడంతో మనిషికి నడక తప్పనిసరి పరిస్థితిగా మారింది. బరువు / ఊబకాయం తగ్గడానికి తప్పనిసరిగా నడక అవసరమని వైద్యులు చెబుతున్నారు. 2లో

## భారీ వర్షాలకు రోడ్డు కోతలు

# పట్టించుకోని అధికారులు...


సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి




కామారెడ్డి జిల్లాలో గత వారం రోజుల క్రితం భారీ ఎత్తున వర్ష బీభత్సం సృష్టించింది. అందరికీ తెలిసిన విషయమే ఎంతో మంది వరదల్లో చిక్కుకొని తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని జిల్లా కలెక్టర్ సారథ్యంలో వరదల్లో చిక్కుకున్న అందర్నీ కాపాడిన విషయం అందరికీ తెలిసిందే కానీ కామారెడ్డి నేషనల్ హైవే ప్రాంతంలో గల వైకుంఠ ధామ మార్గం భారీ వర్షాలకు భారీ కోతకు గండపడింది దీంతో రోడ్డు మార్గంలో వెళ్లాలంటే తీవ్ర భయానక పరిస్థితులు ఉన్నాయి అక్కడికి ద్విచక్ర వాహనం కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. అక్కడే ఉన్న వాటర్ ఫిల్టర్ బెడ్ మున్సిపల్ అధికారులు చూస్తున్నప్పటికీ దాన్ని పట్టించుకున్న నాధుడు కరువయ్యారు. ఎవరైనా చనిపోతే వైకుంఠధామానికి తీసుకెళ్లి మార్గం లేకుండా పోయింది. తీవ్ర కోతకు గురవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది మున్సిపల్ అధికారులు దీనిని కలెక్టర్ దృష్టికి తీసుకుపోకుండా ఆలస్యం చేయడంలో (మిగతా 2లో)



# ఈ నెల 10న తుది ఓటరు జాబితా

## - కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి


సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి


జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల తుది ఓటరు జాబితాను ఈ నెల 10న వెలువరించడం జరుగుతుందని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన (మిగతా 2లో)



## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను

# సత్వరమే పరిష్కరించాలి



## - జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్


సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి


ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 73 అర్జీలు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల (మిగతా 2లో)

# తండ్రిని హత్య చేసిన కుమారుడికి జీవిత ఖైదు

## - 10 వేల రూపాయల జరిమానా - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర వెల్లడి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

2021 మార్చి 16న సిద్దిపేట జిల్లాకు బొంపల్లి కీ చెందిన జన్కంపల్లి విట్టల్ హత్య కేసులో కొడుకు కు జీవిత ఖైదు శిక్ష విధించారని కామారెడ్డి జిల్లా ఎస్పీ తెలిపారు. మృతులు విటల్ జలాలపూర్ గ్రామం, నాగిరెడ్డిపేట మండలం. మృతునికి ఇద్దరు కుమారులనీ ఒకే ఇంట్లో వేరువేరుగా నివసిస్తున్నారన్నారు. ఫిర్యాదురాలి అన్న కొడుకు ఫోన్ ద్వారా తెలియజేసిన ప్రకారం, 2021 మార్చి 15న రాత్రి అన్నం విషయంలో గొడవ జరిగి, ఫిర్యాదురాలు తమ్ముడు జన్కంపల్లి సంగమేశ్వర్ తన తండ్రిని చెంపపై కొట్టి "రేపటి వరకు నీ అంతుచూస్తాను" అని హెచ్చరించాడని మరు సటి రోజున ఉదయం సమయంలో దూలానికి ఉరేసుకొని చనిపోయినట్టు తెలుపగా, విషయంలో వెళ్ళి చూసే సరికి తన తండ్రిని చంపి, రుమాలు కట్టి దూలానికి ఉరేసుకున్నట్లుగా ఉన్నదనీ ఎస్పీ పేర్కొన్నారు.తరచూ అతను తండ్రికి అన్నం పెట్టకుండా ఇబ్బంది పెట్టేవాడని, ఈ నేపథ్యంలో సంగమేశ్వర్ తన తండ్రిని చంపి, రుమాలు కట్టి దూలానికి ఉరేసుకున్నట్లుగా చిత్రీకరించాడని ఫిర్యాదు రాగా నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి మృతుడు విఠల్ వృద్ధాప్యం వల్ల స్వయంగా పనులు చేసుకోలేకపోవడంతో, అతని బాగోగులు చూసుకోలేక నిందితుడు మృతుని చిన్న కుమారుడు జన్కంపల్లి సంగమేశ్వర్ తన తండ్రిని చంపాలని నిర్ణయించుకున్నాడనీ తెలిపారు.2021 మార్చి మాసంలో తన తండ్రి విఠల్ గాఢ నిద్రలో ఉండగా, రుమాలు తీసుకొని అతని మెడ చుట్టూ బిగించి లాగడంతో కొంతసేపటికి ప్రాణం కోసం పోరాడి మృతి చెందాడు. అనంతరం నిజాన్ని దాచిపెట్టేందుకు, అదే రుమాలు మెడకు కట్టి దూలానికి వేలాడదీసి ఆత్మహత్యగా కనిపించేలా చిత్రీకరించాడు.ఇట్టి విషయములో సాక్షులను విచారించి, సరియగు సాక్షాలను సేకరించి నేరస్తుడిని అరెస్టు చేసి తదుపరి కోర్టు యందు అభియోగ పత్రం వేయడం జరిగింది. కేసులో సాక్షులను విచారించి, సాక్షాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని జిల్లా న్యాయమూర్తి వర ప్రసాద్ ని%శీ%దితునికి జీవిత ఖైదు తో పాటు పదివేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింద న్నారు.పోలీసు తరపున వాదనలు వినిపించిన పీపీ టి.రాజగోపాల్ గౌడ్, ఈ కేసును సరియైన పద్ధతిలో విచారణ చేసిన అప్పటి ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ జె. రాజశేకర్, నాగిరెడ్డిపేట్ యస్ఐ రాజయ్య , ప్రస్తుత ఎలారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి, నాగిరెడ్డిపేట్ యస్ఐ భార్గవ గౌడ్ కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్పై రామేశ్వరు రెడ్డి, సాయిలు లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఎమ్మెల్యేను కలిసిన గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు

**సూర్య వేల్పూర్**



రాష్ట్ర మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డిని పడగల్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కలిసి అభివృద్ధి పనులు మంజూరు చేయవలసిందిగా వినతిపత్రం సమర్పించారు. ఇందులో భాగంగా పడగల్ ఎక్స్ రోడ్ నుండి బాల్కొండ వరకు బీటీ రోడ్డు రెన్యువల్, పడగలనుండి శ్రీరాంపూర్ వరకు తార్ రోడ్డు, ఆది మల్లన్న గుట్ట వద్ద గుట్ట చుట్టూ సిసి రోడ్డును పనులను మంజూరు చేయవలసిందిగా కోరారు. పడగల గ్రామంలో ఉన్న రెండు చెరువుల నీళ్లు ఒకే వద్ద నుంచి వెళ్లడం వల్ల అక్కడ రోడ్డుపై ప్రత్యేక ఇబ్బంది అవుతుందని అక్కడ బ్రిడ్జిని మంజూరు చేయవలసిందిగా బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి వేల్పూర్ లో వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ యాల్ల శ్రీనివాస్ రెడ్డి సొసైటీ చైర్మన్ యల్ల హనుమంత రెడ్డి మాజీ ఎంపిటిసిలు ఆమోస్, శ్యామ్ రావు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గున్నాల రంజిత్ టిఆర్ఎస్ నాయకులు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఉన్నారు.

## నమ్ముకున్న నాయకులకు వెన్నుపోటు పొడవడం పోచారం నైజం

### - ఎలమంచిలి శ్రీనివాసరావు

**సూర్య,బీర్కూర్**



నమ్ముకున్న నాయకులకు కార్యకర్తలకు వెన్నుపోటు పొడవడమే పోచారం నైజమని ఎలమంచిలి శ్రీనివాసరావు పోచారం పై తీవ్ర విమర్శలు చేశారు. బీర్కూరు మండలంలో సోమవారం రోజు బారాస కార్యకర్తలు, నాయకులు ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ఎటువైపు అధికారం ఉంటే అటువైపు మారుతాడని పోచారంపై ఘాటు విమర్శలు చేశారు. రాష్ట్రంలో 30 సంవత్సరాలు రాజకీయంలో అనేక పదవులు చేపట్టిన పోచారం అధికారం పై మోజుతో అధికారం ఎటువైపు ఉంటే అటువైపు వెళ్లడానికి ముందుగా ఉంటాడని, కార్యకర్తలు నాయకుల, అభిప్రాయాలు తెలుసుకోకుండానే పోచారం వ్యవహరిస్తారని ఆయన అన్నారు. గతంలో ఎన్నో పదవులు చేపట్టినప్పటికీ మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుతో ఎప్పటికీ నీ వెంటనే ఉంటానని దైవ సాక్షిగా ప్రమాణం చేసినప్పటికీ వెన్నుపోటు పొడవడం పోచారం నైజం అని తెలియజేశాడు. భవిష్యత్తులో బాన్సువాడ నియోజకవర్గానికి ఉప ఎన్నికలు వస్తాయని పోచారం ను చిత్తుచిత్తుగా ఓడిపోవడానికి కార్యకర్తలు అందరూ భీష్మించుకు కూర్చున్నారని ఆయన జోస్యం చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బారాస పార్టీ జెండా ఎగురవేసి గట్టిగా బుద్ధి చెప్పే విధంగా కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త పోచారం ఓటమి కోసమై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షులు అంజిరెడ్డి, సీనియర్ నాయకులు జుబేర్, శ్రీనివాసరావు, స్థానిక నాయకులు బాలకృష్ణ, శివ యాదవ్, మేకల రాములు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ప్రతిభకు పదును

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రంలో గల ప్రభుత్వ బాలురు ఉన్నత పాఠశాలలో టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్ మేళ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి సక్కీ అశోక్ తెలిపారు. మండలంలో గల మొత్తం 39 పాఠశాలల నుండి 100 మంది ఉపాధ్యాయులు పాల్గొని 120 కృత్యాలను ప్రదర్శించడం జరిగిందని అన్నారు. ఈ టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్ మేళ ప్రదర్శనల నుండి 10 ఉత్తమ టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్ లను ఎంపిక చేసి జిల్లా స్థాయి టీఎల్ఎం మేలకు పంపించడం జరిగిందన్నారు. గణితం నుండి ఫకీరా బాద్, ధర్మారం. తెలుగు నాగేపూర్, బినోల. ఇంగ్లీష్ దర్యాపూర్, యంచ, నాగేపూర్, బినోల. ఉర్దూ జన్నేపల్లి, దర్యాపూర్ లు జిల్లా స్థాయికి ఎంపిక అయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య బోధన విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యేలా బోధించేందుకు వీలుగా ఉపాధ్యాయుల్లో నైపుణ్యం పెంపొందించేందుకు విద్యాశాఖ సమగ్ర శిక్ష ద్వారా వృత్యంతర శిక్షణ కార్యాక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పెద్దల భూమయ్య, శివకుమార్ తో పాటు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా పై ఎంపీడీవో ఏకపక్ష నిర్ణయం

### - తూతూ మంత్రంగా ఓటర్ల జాబితా సవరణ

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం కేంద్రం లోని మండల అభివృద్ధి ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఓటర్ల జాబితాలో సవరణలపై వివిధ పార్టీలతో సమావేశం నిర్వహించకపోవడం పట్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జైడి నాగధర్ రెడ్డి ఖండించారు.. సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణపై అఖిలపక్షం సమావేశం అని చెప్పి ఎంపిడిఓ కేవలం అధికార ప్రతినిధి కాంగ్రెస్ పార్టీని నాయకులను పిలిపించుకుని ఓటర్ జాబితా సవరణ తూతూ మంత్రంగా నిర్వహించడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ తప్ప మిగతా పార్టీలు అసలు ఉన్నాయా... లేవా అని ప్రశ్నించారు. ఏక`పక్షంగా ధోరణి సరైంది కాదని అన్నారు. ఎంపిడిఓ కాంగ్రెస్ పార్టీకి ఏజెంట్గా పని చేస్తున్నారని ఆరోపించారు. మీరు ఏదైతే మీడియా గ్రూపులో పెట్టినారు.కేవలం కాంగ్రెస్ నాయకులు తప్ప మిగతా ఏ పార్టీ నాయకులు కూడా లేరు ఏదైతే ఈ ఓటర్ల లిస్టులో పేరు ఉందా లేదా అనేది చెక్ చేయడానికి వీలు లేకుండా,ఓటర్లు నష్టపోయే అవకాశం ఉందని, ఓటర్ల జాబితా సవరణ పై అన్ని పార్టీల నాయకులను ఆహ్వానించాలని డిమాండ్ చేశారు.

## శారీరక, మానసిక ఆరోగ్యానికి..... నడక

(మొదటి పేజి తరువాయి)

నడకతో ఎన్నో ప్రయోజనాలు నడక వల్ల మనిషికి ఎన్నో లాభాలు ఉన్నాయి. నడక వల్ల గుండెకు ఎంతో మంచిది. ఎముకలు బలపడతాయి కండరాలు పటిష్టమవుతాయి. బరువు/కేలరీలు తగ్గుతాయి మధువేహం నియంత్రణ అవుతుంది. మానసిక ఒత్తిడి, రోగ నిరోధక శక్తి డి విటమిన్ లభిస్తుంది. అన్నిటికన్నా ముఖ్యంగా శరీరం యొక్క ఫిట్నెస్ బాగుంటుంది. ప్రస్తుత కాలంలో ఎక్కువగా ప్రజలు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు వెళ్లి రకరకాల ఆయిల్ ఫుడ్లు తినడానికి అలవాటు పడడంతో శరీర ఆరోగ్యంలో అనేక మార్పులు వస్తున్నాయి. చిన్నతనంలోనే పిల్లలు లావు పెరుగుతున్నారు. ఊబకాయం గా మారుతున్నారు. పూర్వం ప్రతి ఒక్కరూ ఏదో ఒక పని చేస్తూ ఉండేవారు ప్రస్తుతం అన్ని ఇంటి వద్దనే శ్రమ లేకుండానే కావాలనుకునే పరిస్థితి నెలకొంది. దాంతో శరీరానికి శ్రమ తక్కువ కావడం వల్ల శారీరక ఆరోగ్యం ఉండడం లేదు. ఇటీవల కాలంలో ఎక్కువగా గుండె నొప్పితో మరణించే వారి సంఖ్య పెరుగుతుంది. మానసిక ఒత్తిడిని తట్టుకునే పరిస్థితి నేటి యువతలో ఉండడం లేదు. వైద్యుల వద్దకు వెళితే తప్పనిసరిగా ఉదయం పూట నడక అలవాటు చేసుకోవాలని నడకతో వ్యాధులకు చెక్ పెట్టవచ్చని చెబుతున్నారు. ఇటీవల కాలంలో ప్రజల్లో నడకపట్ల ఆసక్తి పెరిగింది. వారు ఉండే ప్రాంతాల్లోని మైదానాల్లో ఉదయం సాయంత్రం వేళల్లో వాకింగ్ చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు. అయితే ఆరోగ్యం దెబ్బతిన్న తర్వాత వాకింగ్ చేయడం కన్నా బాల్యం నుండే పిల్లలకు నడక పట్ల ఆసక్తిని పెంచి వారి ఆరోగ్యాన్ని కాపాడితే భవిష్యత్తులో వారు మంచి ఆరోగ్యవంతులుగా తయారవుతారు.

## భారీ వర్షాలకు రోడ్డు కోతలు పట్టించుకోని అధికారులు...

(మొదటి పేజి తరువాయి)



ఆంతర్యం ఏమిటి దీనిని రాజకీయ నాయకులు కూడా పట్టించుకోకపోవ డంతో స్మశాన వాటికకు వెళ్లాలంటే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది రోడ్డు మార్గం భారీ కోతకు గురవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు . ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ దీనిని సందర్శించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం లేకపోలేదు దీనిని అప్పుడే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి కేవలం రోడ్డు మార్గం ఆయన రిపేర్ చేయిస్తే బాగుండేది అనే పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మత్తులు చేపట్టాల్సిందిగా పలువురు కోరుతున్నారు.

## ఈ నెల 10న తుది ఓటరు జాబితా

(మొదటి పేజి తరువాయి)

సమా వేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయడం జరిగిందని అన్నారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 10వ తుది జాబితా వెలువరిస్తామని సూచించారు. మండల స్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కూడా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరడం జరిగిందన్నారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డిప్యూటీ సీ.ఈ.ఓ సాయన్న, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

(మొదటి పేజి తరువాయి)

నుండి వచ్చిన ఫిర్యాదుదారులనుండి వివిధ సమస్యలపై జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ తో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య కామారెడ్డి టౌన్**

దేశంలో నిత్యావసర సరుకులు, ఆహార పదార్థాల పైన పన్ను 18%, 12% నుంచి, 5%, 0% మేర భారీగా పన్ను రేట్లు తగ్గించి సాధారణ ప్రజలపై పన్ను భారాన్ని తగ్గించింది కేంద్రంలోని శ్రీ నరేంద్ర మోదీ గారు సర్కారు. అంత్యోదయ యోజన సిద్ధాంతానికి అనుగుణంగా పని చేస్తున్న శ్రీ నరేంద్ర మోదీ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈరోజు లికామారెడ్డి బీజేపీ పట్టణ అధ్యక్షులు మొటూరి శ్రీకాంత్‌లి గారు మోదీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.దేశ ప్రజల కోసం నిత్యావసర సరుకులపై పన్ను భారాన్ని తగ్గించి, వారికి ప్రధాని మోదీ పండుగ కానుక



ఇస్తే... దీనివల్ల దేశం నష్టపోతోంది అని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడడం సిగ్గుమా లిన వాదన ఇంకొకటి లేదు అని అన్నారు ప్రపంచ దేశాలు ఆంక్షలకు, అధిక పన్ను కు భయపడు తుంటే..వాటన్నటినీ బేఖాతరు చేసి.. దేశ ప్రజలపై పన్ను భారం తగ్గించిన ధైర్యంగల దేశం భారతదేశం.. దమ్మున్న నాయకుడు ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు అని ఈ సందర్భంగా తెలియచేసారు.ప్రపంచ దేశాల్లో నిత్యావసర వస్తువులు గగనాన్ని అంటుతున్నా.. పన్ను భారంతో తమ ప్రజల వెన్ను విరుస్తున్నా.. దేశ ప్రజలకు నిత్యావసర సరుకులు తక్కువ ధరకు అందించాలనే ఉద్దేశం తో GST ని తగ్గించినట్లు పార్టీ శ్రేణులు పట్టణ అధ్యక్షులు మోటూరి శ్రీకాంత్ , అధ్యక్షుడు శ్రీధర్ , విపుల్ ,రజినికాంత్ రమేష్ గౌడ్ ,గోవర్ధన్, భరత్, ప్రవీణ్ ,భూమేష్ యాదవ్, గజ్వేల్ కార్ రాజు, శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య నసురుల్లాబాద్**

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపుపై తీసుకున్న నిర్ణయాన్ని ప్రశంసిస్తూ నసురుల్లాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నేతృత్వం లో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటా నికి పాలాభిషేకం చేశారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ సంయుక్తంగా తీసుకున్న నిర్ణయం ప్రకారం, పేద ప్రజలకు ఉపశమనం కలిగించేలా నిత్యావ సరవస్తువు లు,ఆటోమొబైల్ రంగానికి సంబంధించిన వస్తు వులపై జీఎస్టీని గణనీయంగా తగ్గించడం జరిగిందని పేర్కొన్నారు.బీజేపీ మండల అధ్యక్షుడు చందూరిహన్మాండ్లుమాట్లాడుతూ నిత్యావసర వస్తువులపై ఉన్న 12% జీఎస్టీని 5%కి, ఆటోమొబైల్ రంగంపై ఉన్న 28% జీఎస్టీని18%కి తగ్గించడం జరిగింద న్నారు.



వ్యవసాయ పరికరాలపై ఉన్న 18% జీఎస్టీని 5%కి, విద్యపై ఉన్న 12%ని శూన్యానికి, హెల్త్‌కేర్, ఆహార సామాగ్రి, టెక్స్‌టైల్ వస్తువులపై ఉన్న12 “5కితగ్గించడం జరిగిం దన్నారు. అంతేకాకుండా ప్రతి భారతీయుడికి తప్పని సరిగా హెల్త్ ఇన్సూరెన్స్, లైఫ్ ఇన్సూరెన్స్ అందేలా వాటిపైజీఎస్టీని పూర్తిగా తొలగించా రన్నారు.ఈ నిర్ణయం దేశ చరిత్రలో గొప్ప మైలురాయిగా నిలుస్తుం దని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర నిర్ణయాన్ని స్వాగతించి, పేద ప్రజలకు నిత్యావసర వస్తువులు మరింత చౌకగా అందేలా చర్యలు తీసుకో వాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం GST తగ్గింపుతో రాష్ట్ర ఆదాయం తగ్గుతుందని ఆరోపణలు చేయడం మాను కుని ప్రజల మేలు కోసం ముందడుగు వేయాలన్నారు .దేశ స్వాభిమానా న్ని కాపా డుతూ, ఇతర దేశాల బెదిరింపులకు తలవంచే ప్రసక్తి లేదని, కుటిల బుద్ధితో పన్నులు విధించే దేశాలకు ఈ నిర్ణయం ఒక హెచ్చరిక గా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ఓబీసీ జిల్లా కార్యవర్గ సభ్యులు,గిరిజన మోర్చా అసెంబ్లీ కన్వీనర్ శంకర్, గంగాధర్ గుప్తా,మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు శేఖర్, సాయిలు,గంగాధర్, బండపల్లి శ్రీను, రవికాంత్, రాంగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు గా మూదాం భీమేష్ పటేల్

**సూర్య కామారెడ్డి టౌన్**



తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు అధ్యక్షులు పుటం పురుషోత్తమ్ రావు పటేల్ గారు సంఘం అభివృద్ధి కొరకై వ్యాపార విభాగం ఉపాధ్యక్షులు గా ముదాం భీమేష్ పటేల్ తండ్రి వెంకయ్య కామారెడ్డి గారిని, మరియు రైతు విభాగం సంయుక్త కార్యదర్శి గా మామిండ్ల లింగం పటేల్ కామారెడ్డి గారిని మించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్య క్షులు పురుషోత్తమరావు పటేల్ తో పాటు మామిళ్ల అంజయ్య పటేల్, నీలం నరసింహులుపటేల్ , భాస్కర్ పటేల్, తదితరులు పాల్గొని వారిని అభినం దించి శాలువాతో సత్కరించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ మాపై నమ్మకంతో ఈ పద వులు ఇచ్చినటువంటి రాష్ట్ర అధ్యక్షులు గారికి మరి యు కామారెడ్డి గౌరవాధ్యక్షులు గారికి కృతజ్ఞతలు తెలిపారు,

## ఓటర్ లిస్టులో తప్పులను సరిచేయాలి

**- అఖిలపక్ష నాయకులు**


**సూర్య- బిక్కనూర్**



రానున్న జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికల కోసం ప్రవేశపెట్టిన ఓటర్ లిస్ట్ ముసాయిదాలో తప్పులు ఉన్నాయని, వెంటనే వాటిని సరిచేయాలని కోరుతూ సోమవారం ఎమ్మార్వో సునీతకు అఖిలపక్ష నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకే ఇంట్లో ఉన్న ఓటర్లను ఒకే పోలింగ్ బూతులో కాకుండా వేరువేరు పోలింగ్ బూతులలో ఓట్లు ఉండడం వల్ల ఇబ్బందులు తలెత్తుతాయని, అలాగే చనిపోయిన ఓటర్లను ఇప్పటికీ తొలగించలేదని, ఒక గ్రామంలో ఉన్న ఓటర్లను మరో గ్రామంలో ఓటు హక్కు కల్పించారని, ఈ విషయంపై పలుమార్లు ఫిర్యాదు చేసిన సంబంధిత అధికారులు పట్టించుకోలేదని, ఇప్పటికైనా ఓటర్ లిస్టును సరిచేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు అంబల్ల మల్లేశం, సిపిఎం నాయకుడు కొత్త నరసింహులు తదితరులు ఉన్నారు.

## “పిసిసివిస్తృత స్థాయి కార్యవర్గ “సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**సూర్య కామారెడ్డి టౌన్**



ఈరోజు గాంధీభవన్లో జరిగిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న టి పి సి సి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్ర శేఖర్ రెడ్డి, విస్తృత స్థాయి జరిగిన టువంటి అంశాలు, 1.టిపిసిసి పార్టీ సంస్థ గత నిర్మాణం పై చర్చ, 2. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లో విస్తృతంగా ప్రచారం,3. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికలపై చర్చ 4. తేదీ 15 నా కామారెడ్డి లో బహిరంగ సభ విజయవంతం పై చర్చ, 5. ఓట్ చోరీ, గద్దిచౌడ్, కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా చేపట్టడం 6. అధ్యక్షుల వారి అనుమతితో మిగతా అంశాలు ఈ అంశాలపై విస్తృతం స్థాయి సమావేశం జరిగినది గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారు తెలిపారు.

## రాజకీయ పార్టీల నాయకులతో మండల అధికారుల సమావేశం

**సూర్య- బిక్కనూర్**



రానున్న జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద నూతన ఓటర్ ముసాయిదాను రెండు రోజుల క్రితం ప్రచురించారు. ఈ మేరకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ లిస్టులో అభ్యంతరాలపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల వారీగా ఓటర్ లిస్టులో ఏవైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని మండల పరిషత్ అధికారులు సూచించగా, పలువురు ఓటర్ లిస్ట్ సమస్యలపై అభ్యంతరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సూపరింటెంట్ రాజ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ సిద్ధి రాములు, కార్యాలయ సిబ్బంది నరేందర్, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## వర్షాలతో దెబ్బతిన్న పంట రైతులను ఆదుకోవాలి

**సూర్య మోపాల్**

మోపాల్ మండలంలో వర్షాలతో దెబ్బతిన్న పంటలను సర్వే చేసి రైతులను ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భూమయ్య డిమాండ్ చేసారు. కులాస్ పూర్, చిన్నాపూర్,బాడ్స్, తదితర గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను పరశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలాల్లో అడ్డం పడిన విద్యుత్తు స్తంభాలను, తీగలను తొలగించకపోవడం, విద్యుత్తు సరఫరా చేయకపోవడం అధికారులు నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయని విమర్శించారు. నాసిరకంగా స్తంబాలు ఏర్పాటు చేసిన గుత్తేదారుపై చర్యలు తీసుకోవాలని, పొలాల్లో ఉన్న స్తంభాలు తొలగించి అన్నదాతలకు ఇబ్బందులు లేకుండా కరెంట్ సరఫరా చేయాలనీ కోరారు. ధ్వంసమైన రోడ్డుకు మరమ్మత్తులు చేయాలన్నారు. సీపీఐ జిల్లా నాయకుడు సీఎచ్సాయగౌడ్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, నాయకులు హుషేన్, జైపాల్, తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంది

**సూర్య- బిక్కనూర్**




విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యా యుల చేతిలోనే ఉందని, కౌసల్య దేవి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జ్ఞాన ప్రకాష్ రెడ్డి చెప్పారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలు ఉపాధ్యాయ దినోత్స వాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా పాఠశాలల్లో విద్యను బోధిస్తున్న ఉపా ధ్యాయులను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం జ్ఞాన ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద విద్యార్థుల కోసం తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని మండల విద్యా వనరుల అధికారి రాజా గంగా రెడ్డికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఫౌండేషన్ సభ్యులు శంకర్, డప్పు రవి విద్యార్థులు ఉన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం

**సూర్య నసురుల్లాబాద్**



నసురుల్లాబాద్ మండ లంలో విద్యాశాఖ, పీఆర్టీయూ మండల శాఖ ఆధ్వర్యం లో గురుపూజోత్సవాన్ని పురస్కరించుకునీ సోమవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిం చారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యా యులను సత్కరించడం జరిగింది .ఉత్తమంగా సేవలం దించిన భూమయ్య,బాల్రాజ్,శ్రీనివాస్, మౌనిక, మొగులయ్య, కాంచన, నరేష్, సంధ్యారాణి, తబస్సుమ్ నాజ్, పెంటు బాయ్ల వంటి పది మంది ఉపాధ్యాయు లను ఎంపీడీవో రవి ఈశ్వర్ గౌడ్, మండల విద్యాశాఖ అధికారి చందర్, పీఆర్టీయూ మండల అధ్యక్షు డు హన్మండ్లు,ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్ చేతుల మీదుగా శాలువాలు ,ప్రశంసా పత్రాలతో సన్మానించారు.కార్యక్రమానికి మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని గురువుల సేవలను ప్రశంసిం చారు.ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు కు దారి చూపే దీపస్తంభాలుగా ఉన్నారని,వారి సేవలు సమాజానికి ఎంతో విలువైనవని కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు అభిప్రాయపడ్డారు.

## అక్రమ వెంచర్ల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయ సమీపంలో వెలసిన అక్రమ వెంచర్ల యజమానులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఆర్.టి.ఐ జిల్లా ప్రతినిధి గంగల రవీందర్ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ శివారులో కౌసల్య వెంచర్ ఏర్పాటు చేసి, గ్రామ పంచాయతీకి కేటాయించిన 10 శాతం స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా రేకుల షెడ్డు, తమ అవసరాల కోసం పెన్సింగ్ వేసుకున్నారని, వెంటనే సంబంధిత అధికారులు అక్రమనదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# ప్రారంభమైన కమ్మర్ పల్లి మండల అంతర పాఠశాలల క్రీడోత్సవాలు

**సూర్య కమ్మర్ పల్లి**

కమ్మర్ పల్లి మండల అంతర పాఠశాలల క్రీడోత్సవాలు 2025 -26 విద్యా సంవత్సరానికి గాను ఎంపి హెచ్ ఎస్ అమీర్ నగర్ పాఠశా లలో కమ్మర్ పల్లి మండల అంతర పాఠశాలల క్రీడోత్సవాలను బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సోమవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.గ్రామంలో ఉన్న ఉత్సాహవంతులైన యువత అందరూ కలిసి ఏర్పడిన గ్రామ ఆర్గనైజింగ్ కమిటీ ,గ్రామ అభివృద్ధి కమిటీ మరియు గ్రామ ప్రజల సౌజన్యంతో ఘనంగా ప్రారంభించారు.మొదటి రోజు ప్రారంభ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థుల మార్చ్ ఫాస్ట్ తో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి, బాల్కొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు క్రీడలు మనోధైర్యాన్ని ఇస్తాయని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులకు కొదువ ఏమీలేదని, ప్రోత్సహిస్తే జాతీయ స్థాయికి ఎదిగే




క్రీడాకారులు ఉన్నారని ఆయన అన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే క్రీడల పై ఆసక్తి పెంచుకోవాలన్నారు.క్రీడల్లో సత్తా చాటితే స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగం పొందవచ్చని తెలిపారు.క్రీడా పోటీల్లో ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా ఆడి జట్టు గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు.ఓడిపోతే అసంతృప్తికి లోనవ్వకుండా మరోమారు గెలుపు కోసం పోరాడాలని సూచించారు.జరిగిన మార్చ్ ఫాస్ట్ లో ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి స్థానంలో జడ్ పి హెచ్ ఎస్ చౌట్ పల్లి, రెండవ స్థానంలో సంయుక్తంగా కోనా సముందర్ మరియు బషీరాబాద్ జడ్ పి హెచ్ ఎస్ లు,మూడవ స్థానంలో జడ్ పి హెచ్ ఎస్ హాసకొత్తూరు లు నిలిచాయి. ప్రైవేట్ పాఠశాలల మార్చి ఫస్ట్ లో మొదటి స్థానంలో విజ్ఞానజ్యోతి స్కూల్,రెండవ స్థానంలో కృష్ణవేణి స్కూల్,మూడవ స్థానంలో శ్రీ విద్యా సాయి హై స్కూల్ కమ్మర్ పల్లి పాఠశాలలు విజేతలుగా నిలిచాయి.ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఆతిథ్య పాఠశాల ఎంపి హెచ్ ఎస్ అమీర్ నగర్ ఉత్తమ ప్రతిభ షీల్డ్ గెలుచుకుంది.విజేతలకు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఎంసి చైర్మన్ నర్సయ్య,వైస్ చైర్మన్ బుచ్చన్న,మండల విద్యాధికారి ఆంధ్రయ్య,స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్ కిరణ్,విలేజ్ ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షులు క్యాతం గంగారెడ్డి,ఉపాధ్యక్షులు పుప్పాల నరసయ్య,కోశాధికారి గుర్రం నరేష్ మరియు విడిసి అధ్యక్షులు పుప్పాల గంగాధర్, ఉపాధ్యక్షులు క్యాతం రాజేందర్,కోశాధికారి సరాత రఘు మరియు అన్ని సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మరియు అన్ని ఉన్నత, ప్రాథమి కోన్నత, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన రైతు కూలి సంఘం నాయకులు

**సూర్య రెంజల్**



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద ఉధృతి తో నష్టపోయినటువంటి రైతులందరికీ నష్టపరిహారం అందజేయాలంటూ రెంజల్ మండల రైతు కూలి సంఘం నాయకులు తాసిల్దార్ కార్యాలయం ధర్నా నిర్వహించి, వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం రెంజల్ మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాను నిర్వహించి తాహసిల్దార్ శ్రావణ్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు పుట్టి నాగన్న, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పార్వతి రాజేశ్వర్ మాట్లాడుతూ...ఇటీవల భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు సోయాబీన్ పంటకు 70 వేల ఇవ్వాలని, వరి పంటకు 50వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు బ్యాంకు నుండి రుణాలు తీసుకునేటప్పుడు రైతు బీమా చేసుకున్నార బ్యాంక్ అధికారు భీమ చేయలేము తేల్చి చెప్పారు. వెంటనే బీమా సౌకర్యం కల్పించి నష్టపోయిన రైతులకు ఆదుకోవాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం డిమాండ్ చేశారు.వ్యవసాయ రంగంలో యంత్ర పరికరాలు ప్రవేశంతో కోట్లాదిమంది వ్యవసాయ కార్మికులు ఉపాధి కోల్పోయారు. వీరిని ఆదుకోవడానికి ఉపాధి హామీ చట్టం రూపకల్పన జరిగింది. కానీ ఈ 11 సంవత్సరాల కాలంలో ఈ చట్టానికి తూట్లు పొడుస్తూ ప్రతి ఏటా బడ్జెట్లో కోతలు విధించడం సరికాదని వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించే ఈ పథకానికి బడ్జెట్లో అధిక శాతం కేటాయించాలని,వీరికి పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోమండల కార్యదర్శి షేక్ నసీర్, ఒడ్డెన్న,పెద్ద పెద్దలు, పోశెట్టి,జబ్బార్, పోశెట్టి. మక్కన్న, సాయిలు, సుదర్శన్, శివాజీ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**సూర్య రెంజల్**



దేశ అభివృద్ధి నిర్మాణంలో ఉపాధ్యా యుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఆదినారాయణ అన్నారు. సోమవారం రెంజల్ మండలంలోని కంద కుర్తి ఉర్దూ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయ దినోత్సవని పురస్కరించుకొని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ నిర్మాణంలో మరియు విద్యార్థుల అభివృద్ధిని చేసే దానిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమై ఒదన్నారు. ఉపాధ్యాయుల స్థానం ఎల్లప్పుడూ ఉన్నతంగా ఉంటుందన్నారు. విద్యార్థులకు జ్ఞానంలో వెలుగులను నింపడం జరుగుతుందని, విద్యార్థులను గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు అబ్దుల్ కరీం ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారు.

## పంట నష్టం అంచనాల నివేదికలు సిద్ధం చేయాలి

**- ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు**

**సూర్య నిజాంసాగర్**




ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా పంట నష్టం జరిగిన అంచనాల నివేదికలను సిద్ధం చేయాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. సోమవారం జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన నష్ట నివారణ చర్యల పై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించా రు.ఇటీవల కురిసిన కుండపోత వర్షాల కారణంగా జుక్కల్ నియోజకవర్గం లోని పలు ప్రాంతాలు నీట మునిగి పంట నష్టం, ఆస్థి నష్టం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో నష్ట పోయిన పంట పొలాల్లో పూర్తి స్థాయి అంచనాలతో నివేదిక సిద్ధం చేయాలని, పంట నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం నుండి నష్ట పరిహారం అందించే దిశగా పని చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకు ంటుంది అన్నారు. వరదల వల్ల పంట పొలాల్లో ఏర్పడిన ఇసుక మేటలను తొలగించి రైతులు సాగు చేసుకోవడానికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.దెబ్బతిన్న రోడ్లు, బ్రిడ్జిలు,కల్వర్టులు, చెరువు కట్టలు, కాలువల మరమ్మతుల పునర్నిర్మాణం కోసం అంచనాలతో కూడిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్, జుక్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ దేశాయ్, నియోజకవర్గంలోని అన్ని మండలాల తహసిల్దార్ లు, వివిధ శాఖ ల అధికారులు, పాల్గొన్నారు.

## మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని ర్యాలీ

**సూర్య బాన్సువాడ రూరల్**




మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు (మిలాద్ ఉన్ నబీ) సందర్భంగా పట్టణం లో ముస్లింలు సోమవారం ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ,ప్రవక్త మహమ్మద్ జీవితం ఆయన బోధించిన మానవత్వం, ప్రేమ,శాంతి, సామరస్యం,ఏకత్వం వంటి విలువలను ప్రజలకు తెలియజేశారు. మసీదుల నుంచి ప్రారంభమైన జులుస్ ద్విచక్ర వాహనాలతో ప్రధాన వీధుల గుండా సాగింది.యువకులు మంచి నీరు, శీతల పానీయాలు, స్వీట్లు పంపిణీ చేస్తూ భక్తులకు సేవలం దించారు. ప్రవక్త ఇచ్చిన సందేశాలను ప్రస్తావిస్తూ, శాంతి మరియు సమాజం లోని అన్నివర్గాల మధ్య ఐక్యతకు కృషి చేయాలని పిలుపుని చ్చారు. కార్యక్రమం లో ,ఎజాజ్,గౌస్ పాషా,వాహబ్ తదితరులు పాల్గొని,మిలాద్ ఉన్నబీశుభాకాంక్షలనుఅందజేశారు.

## పట్టణ సిఐ ని ఘనంగా సత్కరించిన “రామ్ దళ్ యూత్”

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలోని నిర్వహించిన గణేష్ శోభయాత్ర కార్యక్రమంలో పగలు రెయ్ లెక్కచేయకుండా బందోబస్తు నిర్వహించిన పోలీస్ యంత్రాంగానికి రామ్ ధల్ గణేష్ గొల్లవాడ ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలియజేస్తూ పట్టాన సిఐ నరహరి గారికి తొమ్మిది రోజులు పూజలు అందుకున్న గణేష్ లడ్డు అందజేసి వారికి శాలువతో సత్కరించాడం జరిగింది, ఈ కార్యక్రమంలో పతిపాక తరుణ్ గౌడ్ , రుతిక్ ,నవీన్.చరణ్.భరత్. వంశీ. సాయితేజ.మని. కృష్ణ.సిద్దు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులతో సమావేశం

**సూర్య వేల్పూర్**




ఈరోజు మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ఈనెల 6 న జారీ చేయబడిన ఎంపీటీసీ జడ్పిటిసి ముసాయిదా ఓటర్ల జాబితా మరియు ఫైనల్ పోలింగ్ కేంద్రాల వివరములు తగు సూచనలు సలహాలు మరియు ఏవైనా ఆక్షేపణలు ఇచ్చుటకు సమస్త రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులతో ఉదయం 12 గంటలకు సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో బాలకిషన్ తెలిపారు.ఇట్టి సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు అని వారి అమూల్య మైన సూచనలు ఎన్నికలకు సందేహాలు నివృత్తి చేసుకోవడానికి ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈరోజు గ్రామాల ఎంపీటీసీ జడ్పిటిసిల ఓటర్ లిస్టులు పరిశీలించుకున్నారు అని అన్నారు ఇట్టి కార్యక్రమంలో ప్రజాప్రతినిధులతో పాటు మండల సూపరిండెంట్ నివేదిత మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**సూర్య మాక్లూర్**



ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో గల రైతు వేదికలో సోమవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిలుగా ఎంపీడీవో బ్రహ్మానందం,తహసీల్దార్ ఆకుల శేఖర్ హాజరయ్యారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి,జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా వివిధ పాఠశాలకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ..విద్యతోనే ప్రతి ఒక్కరు రాణించడం జరుగుతుందని,విద్య నేర్పిన గురువును,జన్మించిన తల్లిదండ్రులను ఎప్పటికీ మర్చిపోకూడదని పలువురు ఉపాధ్యాయులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అశోక్, దేవన్న,పిఆర్టియు అధ్యక్షుడు నాగేష్ రెడ్డి,పండిత్ పరిషత్ జిల్లా అధ్యక్షుడు జమిలుల్లా,రామకృష్ణ,రాజారాం, రచ్చ మురళి,సంజీవ్,సురేష్ బాబు, శంకర్, సురేష్,వెంకట రమణ చారి,కేజీబీవీ ప్రత్యేక అధికారి స్రవంతి, సుచిత్ర, సునంద,జయశ్రీ,సునీత,దీప,విజయలక్ష్మి,రచన,తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఎన్ఎస్ఎస్ కార్యక్రమం

**సూర్య మాక్లూర్**




మండలంలోని ముత్యంపల్లి గ్రామ పాఠశాలలో సోమవారం జాతీయ సేవ పథకం (ఎన్ఎస్ఎస్) ఉమెన్స్ కళాశాల విద్యార్థులచే క్యాంప్ ప్రారంబించారు.ఈ క్యాంప్ ఏడు రోజుల పాటు కొనసాగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో బ్రహ్మానందం హాజరై విద్యార్థులచే ప్రారంబించారు.ప్రిన్సిపాల్ భారతి రెడ్డి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి, కాలేజీ యాజమాన్యం,ఎన్ఎస్ఎస్ వాలింటీర్స్,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ ఎస్పీ చేతుల మీదుగా స్పీడ్ లేజర్ గన్స్ ప్రారంభం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జాతీయ రహదారి 44వ సదాశివ నగర్ లిమిట్స్ లో స్పీడ్ లేజర్ గన్స్ ను సోమ వారం రోజున ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ లు ప్రారంభించారు.

- ప్రజల ప్రాణాలను కాపాడేందుకే వేగ నియంత్రణ ఏర్పాట్లు - నిబంధనలు ఉల్లంఘి ంచిన వారికి స్పీడ్ లేజర్ గన్స్ ద్వారా చాలనాలు జారీ అవుతాయని వారు తెలిపారు.

- జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకున్న భద్రతా చర్యల లో భాగంగా, కట్టుదిట్టమైన నిబంధనల అమలు ఫలితంగా ఈ సంవత్సరంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీ యంగా తగ్గింది. 2024 ఆగస్టు వరకు జిల్లాలో మొత్తం 188 రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోగా, 2025 ఆగస్టు వరకు వాటిని 145కి తగ్గించగ లిగాం. దీని ద్వారా మొత్తం 22.9% తగ్గుదల నమోదైంది. అదేవిధంగా మరణాలు 197 నుండి 153కి తగ్గి 22.3% తగ్గుదల ఉన్నది. అలాగే గాయపడ్డ కేసులు కూడా 181 నుండి 173కి



తగ్గగా, గాయపడిన వ్యక్తులు 355 నుండి 298కి తగ్గడం ద్వారా రోడ్డు ప్రమాదాల నియం త్రణలో గణనీయమైన తగ్గుదల నమోదైంది. ఇది జిల్లా స్థాయిలో రోడ్డు భద్రతా చర్యల విజయాన్ని సూచిస్తూ, ప్రజల ప్రాణ రక్షణలో ఒక గొప్ప ముందడుగుగా నిలిచింది. రోడ్డు ప్రమాదాల తగ్గుదలకు ప్రధాన కారణాలు ౨ ప్రతిరోజూ వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్‌లు, హెల్మెట్ & లైసెన్స్ లేని వాహనదారులపై కఠిన చర్యలు, అతివేగం గా ప్రయాణించే వారిపై జరిమానాలు విధించ డం అని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.

ఈ కార్యక్ర మంలో భాగంగా, ఈ రోజు జిల్లా కలెక్టర్ఆశిష్ సాంగ్వాన్ మరియు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, సదాశివనగర్, ఎన్‌హెచ్-44 వద్ద అయ్యప్ప ఆలయం సమీపంలో స్పీడ్ లేజర్ గన్స్ ను ప్రారంభించారు. జిల్లాలో మొత్తం మూడు స్పీడ్ లేజర్ గన్స్ వాహనదారుల వేగా న్ని నియంత్రించడం కొరకు పనిచేస్తున్నవి. అధిక వేగంతో ప్రయాణించే వాహనాలను గుర్తించి జరిమానాలు విధించి క్రమంగా వారి వాహణముల వేగనియంత్రణ చేయడం, తద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం ప్రధాన ఉద్దేశం. ఇకపై ఈ లేజర్ గన్స్ జాతీయ రహదారి (NH-44), జాతీయ రహదారి (NH-161), మరియు రాష్ట్ర రహదారులపై ఉంటాయన్నారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ద్వారా మీ ప్రాణాన్ని, మీ కుటుంబ సభ్యుల ప్రాణాలను కాపాడుకోండి" అని జిల్లా పోలీసు శాఖ ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ న్నాం అని జిల్లా ఎస్పీ తెలిపారు.

# జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడిగా పసుపుల పెద్ద సాయిలు

**సూర్య బాన్సువాడ రూరల్**



కామారెడ్డి జిల్లా ఫిషరీస్ కోఆపరే టివ్ సొసైటీ లిమిటెడ్‌కు కొత్త అధ్యక్షుడిని నియమిస్తూ ఉత్తర్వు లుజారీచేసింది. బాన్సువాడ మండల ంలోని సోమేశ్వర్ ప్రాథమిక మత్స్యకార సహకార సంఘానికి చెందిన పసుపుల పెద్ద సాయిలును తాత్కాలికం గా అధ్యక్షుడిగా నియమిం చారు. అధ్యక్ష పదవి మోతె (లింగం పేట్ మండలం) ప్రాథమిక మత్స్యకార సహకార సంఘా నికి చెందిన సత్యనారాయణ అనర్హత కారణంగా ఖాళీ అయింది. ఈ ఖాళీని భర్తీ చేయ డానికి తెలంగాణ కోఆపరేటివ్ చట్టం, 1964 లోని సెక్షన్ 32-B ప్రకారం ప్రస్తుతం జిల్లా ఫిషరీస్ కోఆపరేటి వ్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్న పసుపుల పెద్ద సాయిలును తాత్కాలిక అధ్యక్షు డిగా నియమిం చారు. జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న సాయిలు, తాత్కాలికంగా జిల్లా వ్యవహారాలను పర్యవేక్షించనున్నారు. ఎన్నిక లు జరిగే వరకు,లేదా తదుపరి ఆదేశాలు జారీ అయ్యేవరకు ఆయన అధ్య క్షుడిగా కొనసాగుతారు. ఈ నియామకం జిల్లాలోని మత్స్యకార సంఘాల అభివృద్ధికి దోహదపడుతు ందని, స్థానికంగా చేపల పెంపకం మరియు సహకారకార్యకలాపాలకు మరింత బలాన్ని అందిస్తుందని అధికారులు పేర్కొన్నారు.

# జిప్టితో పేదల జీవితాల్లో వెలుగు

**-బిజెపి మండల అధ్యక్షుడు క్రాంతి**

**సూర్య,లింగంపేట్**



ఆర్థికంగా దేశం బలపడడానికి పన్ను శాతాన్ని జిఎస్టి బిల్లు ద్వారా తగ్గించి ఈ దేశంలోనే ఘనసీయమైన మార్పు తీసుకొచ్చి నటువంటి మోడీ భారత దేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నారని లింగంపేట్ బిజెపి మండల అధ్యక్షుడు క్రాంతి కుమార్ అన్నారు. సోమవారం లింగంపేట్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా క్రాంతి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు మేలు చేసే విధంగా నిత్యవసర వస్తువులపై12 శాతం జీఎస్టీ నుంచి 5 శాతానికి, ఆటో మొబైల్ రంగంలో 28 శాతం నుంచి 18 శాతం తగ్గించడం జరిగింద న్నారు. అలాగే ఆరోగ్య బీమా,జీవిత బీమా పై పూర్తిగా పన్ను శాతం తగ్గించడం సామాన్య మద్దతు కుటుంబాలకు ఎంతో మేలు చేసే విధంగా జీఎస్టీని తగ్గించడం గర్వకారణమని అన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం దీపావళి పేదల జీవితంలో వెలుగు నింపుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షుడు మహారాజుల మురళి, జిల్లా మహిళా నాయకురాలు పెద్ది సంగీత,మండల ప్రధాన కార్యదర్శులు ఆకుల విష్ణువర్ధన్, మార్గం సుభాష్, ఉపాధ్యక్షులు గొల్ల సాయిలు,దూరిశెట్టి రవి,పెద్ద బోయిన అనిల్,చేపూరి వంశీకృష్ణ,బిజెపి నాయకులు మాసుల శ్రీనివాస్,శివన్న గారి నవీన్ కుమార్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మోతె మల్లయ్య,శివరాత్రి నారాయణ, బూత్ అధ్యక్షులు బొల్లు గణేష్, రాజరాం సురేష్,ముస్తాపూర్ గణేష్, రాజరాం సాయి తేజ, పాల్గొన్నారు.

# నిజాంసాగర్ ప్రాజెక్టు గేట్లు మూసివేత

**- దిగువ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**సూర్య నిజాంసాగర్**



నిజాంసాగర్ ప్రాజెక్టు వరద గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదలను సోమవారం నిలిపివేసి గేట్లను మూసి వేశారు. ప్రాజెక్టు లోకి ఎగువ పరివా హక ప్రాంత ంలో నుండి నీటి ఇన్ ఫ్లో తగ్గడంతో నీటి విడుదలను నిలిపివేసినట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్టు నీటిమట్ట సామర్థ్యం 1405 అడుగులకు గాను 1404.72 అడుగులు, టీఎంసీలలో 17.80 టీఎంసీలకు గాను 17.39 టీఎంసీల నీరు ప్రాజెక్టులో నిలువ ఉన్నట్లు నీటిపారుదల శాఖ ఏఈఈ అక్షయ్ సోమవారం సాయంత్రం తెలిపారు. ప్రాజెక్టులోకి నీటి ఇన్ ఫ్లో పెరిగితే ఏ సమయంలోనైనా ప్రాజెక్టు గేట్లు ఎత్తే అవకాశం ఉందన్నారు. ప్రాజెక్టు దిగువ పరివాహక ప్రాంత రైతులు, పశువులు, మేకలు, గొర్ల కాపరులు, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిజాంసాగర్ ప్రధాన కాలువ ద్వారా 1500 ల క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతుందన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు నీటితో నిండి ఉండడంతో నిండుకుండలా జలకళలాడుతోంది.

## జిల్లా కలెక్టర్ గారిచే విద్యార్థి విజ్ఞాన్ మంథన్ బ్రోచర్ ఆవిష్కరణ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ చేతుల మీదుగా జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరామిరెడ్డి ఆధ్వ ర్యంలో విద్యార్థి విజ్ఞాన్ మంతన్ పరీక్షకు సంబందించిన బ్రోచర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న శాస్త్రీయ ఆలోచనలు పెంపొం దించేందుకు, విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక ఆలోచనలను ఆవిష్కర ణ వైపు ప్రోత్సహించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. విద్యార్థులు పరిశోధన మరియు ప్రయోగాల్లో రాణించేలా విద్యార్థి విజ్ఞాన్ మంతన్ పేరుతో జాతీయ స్థాయిలో ప్రతిభ పరీక్ష నిర్వహిస్తుంది. కేంద్ర ప్రభుత్వం సాంకేతిక సమాచార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్రతిభ పరీక్షను NCERT,NCSM, విజ్ఞాన భారతి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ ప్రతిభ పరీక్షకు దేశంలోని ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ ఫస్టియర్ చదువుతున్న వారికి ఈ పరీక్షకు అవకాశం ఉందని ఇందులో ప్రతిభ కనబరిచిన వారికి భారతదేశ ప్రముఖ పరిశోధనా సంస్థలలో ఇంటర్న్షిప్ ,స్కాలర్షిప్ పొందే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విజ్ఞాన్ మంతన్ జిల్లా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అనగా :08న సోమవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరమం, కామారెడ్డి నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సంవత్సరం (41) మంది ఉపాధ్యా యులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ . ఆశిష్ సంగ్వాన్, శాసన మండలి సభ్యులు సి హెచ్. అంజి రెడ్డి బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చందర్ నాయక్ గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి కామారెడ్డి ఆర్.డి.వో. . వీణ జిల్లా విద్యాశాఖ అధికారి, కామారెడ్డి ఎస్. రాజు మరియు జిల్లా విద్యా శాఖ కార్యాలయ సిబ్బంది తోపాటు ఉత్తమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా షేక్ అహ్మద్

**సూర్య నిజాంసాగర్**



కామారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా షేక్ అహ్మద్ ఎంపికయ్యారు. బిచ్కుంద మండలం లోని ఎల్లారం యుపిఎస్ పాఠశాలలో ప్రధానోపా ధ్యాయులుగా ఆయన విధులు నిర్వహిస్తున్నారు. షేక్ అహ్మద్ వివిధ పాఠశా లల్లో డిప్టేషన్ పై బోధించి, పదో తరగతి విద్యార్థులకు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు ల చేతుల మీదుగా షేక్ అహ్మద్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో పట్టబద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ,బిచ్కుంద యం. ఇ. ఓ శ్రీనివాస్ రెడ్డి, పి ఆర్ టి యు జిల్లా అద్యక్షులు ఎ. కుషాల్ , జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట శ్రీనివాస్ రెడ్డి,మండల అద్యక్షులు సీమ. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సయ్యద్. ఇర్షాద్ అలీ, ఉపాధ్యాయులు షేక్ నయీం, సిఆర్పి ప్రమోద్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పరిశీలన

**సూర్య- నవీపేట్**



స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మండలంలో గల స్టేషన్ ఏరియాలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను నిజామాబాద్ వ్యవసా య మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు జంగిటి రామచందర్ పరిశీలించి స్లాబ్ నిర్మాణ పనులకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఇంటి నిర్మాణానికి సంబంధించి సమస్యలుంటే తెలుపాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరి స్తామని లబ్ధిదారులతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడానికి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్నికి రూపకల్పన చేసిందని అందుకు అనుగుణంగా లబ్ధిదా రులు త్వరితగతిన ఇంటిని నిర్మించుకోవాలని సూచించారు. బిల్లుల చెల్లిం పులలో ఎలాంటి అపోహలొద్దని దశలవారీగా ఇందిర ఇండ్ల నిర్మాణ బిల్లులు ఇంటి నిర్మాణాన్ని బట్టి లబ్ధిదారులు ఖాతాలో ప్రభుత్వం జవచే స్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భగవాన్, మైనార్టీ మండల అధ్యక్షులు మూస నియోజకవర్గ ఉపాధ్యక్షులు అవేస్ పాల్గొన్నారు.

# పందుల బెడద పట్టించుకునే నాధుడు లేడా

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండల కేంద్రంలో పందులు స్వైర్య విహారం చేస్తున్నాయని స్థానికులు అరోపిస్తున్నారు. గత కొంతకాలంగా గ్రామంలో విచ్చలవిడిగా పందులు కా లనీలో తిరుగుతున్న గ్రామపం చాయతీ సిబ్బంది గానీ, అధికారులు గాని పట్టిం చుకోవడంలేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. ఒకవైపు కుక్కల బెడదతో, మరోవైపు పందుల బెడదతో అనారోగ్యం పాలవుతున్నామని అధికారులు స్పందించి, గ్రామంలో కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వరద బాధితులకు రిలీఫ్ కిట్

## - రామకృష్ణ మట్ వారి సహకారంతో



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలోని వరద బాధిత కుటుంబాలకు సోమవారం కామారెడ్డి పట్టణంలోని ఇఎస్ఆర్ గార్డెన్స్ లో రామకృష్ణ మట్, ఇన్ఫోసిస్ సహకారంతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా రిలీఫ్ కిట్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మునుపెన్నడు లేని విధంగా జిల్లాలో కురిసిన అధిక వర్షాల కారణంగా వరదలు సంభవించి తీవ్ర నష్టం కలిగించిందని అన్నారు. వరద



బాధితుల కుటుంబాలను ఆదుకునేందుకు రామకృష్ణ మట్ ముందుకు వచ్చి ఇప్పటికే వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందించడం జరిగిం దని తెలిపారు. ఈరోజు కామారెడ్డి పట్టణంలో ఇన్ఫోసిస్ మరియు రామకృష్ణ మట్ వారి సహకారంతో ముంపు బాధిత కుటుంబాలకు 334 రిలీఫ్ కిట్స్ ను అందించడం జరిగిం దని తెలిపారు. రిలీఫ్ కిట్లో బియ్యం, పప్పు, నూనె, సబ్బులు, పప్పులు, ఉప్పు, పసుపు తదితర నిత్యావసర సరుకులు, బ్లాంకెట్లు, దుప్పట్లు ఈ రిలీఫ్ కిట్ లో ఉన్నాయి. అదేవిధంగా ఈ నెల 9వ తేదీ మంగళవారం నాడు ఎల్లారెడ్డిలో వరద బాధిత కుటుంబాలకు 150 కిట్లను, బాన్సువా డలో 150 కిట్లను ఇన్ఫోసిస్ మరియు రామకృష్ణ మట్ సహకారంతో అందించడం జరుగుతుందని అన్నారు. ఆపద సమయంలో ముందుకు వచ్చి వరద బాధితులను ఆదుకుంటున్నందుకు రామకృష్ణ మట్ మరియు ఇన్ఫోసిస్ సంస్థకు జిల్లా ప్రజల తరఫున కృతజ్ఞత తెలుపుతున్నట్టు తెలిపారు. ఈరోజు రేపు అందజేసే మొత్తం కిట్ల విలువ 20 లక్షల రూపాయలు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి వరద భాదితులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆర్డిఓ వీణ, తహసీల్దార్ జనార్ధన్, రామకృష్ణ మట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్య ంలో జిఎస్టి తగ్గించ డానికి హర్షిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి సోమవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి రాజేంద్ర గౌడ్ మాట్లాడుతూ. ప్రధాని మోదీ పేద, బడుగు, బలహీన, మధ్యతరగతి వర్గాలకు న్యాయం చేయాలనే ఉద్దేశ ంతో ఎలక్ట్రానిక్ వస్తువులు, నిత్యవసర వస్తువులు, బీమా, వ్యవసాయ పని ముట్లు వంటి వాటిపై జిఎస్టి తగ్గించడం హర్షించ దగ్గ పరిణామం తెలిపా రు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మైస రాద, జిల్లా ఐటీ సెల్ ఇంచా ర్జి పిల్లి శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి భూషణ్, సొసైటీ డైరెక్టర్ లు గణేష్, రాము, బీజేవైఎం మండల అధ్యక్షులు బండారి రాజశేఖర్, శక్తి కేంద్ర ఇన్చార్జిలు గోపాల్, సాయన్న, ప్రవీణ్ రాజ్, గంగాధర్ యాదవ్, సందీప్, భువనేశ్వరరావు కులకర్ణి, జైసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**సూర్య- నవీపేట్**



విద్యార్థులకు విద్యాభ్యాసం చేసి వారిని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు నిస్వార్థంగా కృషి చేసేది ఉపాధ్యాయులేనని, మండలానికి చెందిన 25 మంది ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం హర్షనీయమని మండల విద్యాశాఖ అధికారి సక్కి అశోక్ అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సోమవారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ బాలురు ఉన్నత పాఠశాలలో మెమొంటో, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మండలానికి చెందిన 25 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం మండలానికి గర్వకారణమని అన్నారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో జిల్లాలోనే మండలానికి చెందిన ఉపాధ్యాయులు ముందుంటారని అనడానికి గత పదవ తరగతి ఫలితాలే నిదర్శనం అని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పెద్దల భూమయ్య, శివకుమార్ తో పాటు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ భవన నిర్మాణానికి కృషి చేస్తా

### - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**సూర్య ఇందూర్**




ప్రగతినగర్ మున్నూరు కాపు కళ్యాణ మండపం లో నిర్వహించిన వరల్డ్ ఫిజియోథెరపీ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు "ఆధునిక జీవన శైలిలో ఫిజియోథెరపీ అత్యంత అవసరమైన వైద్య సేవగా మారిందన్నారు. ఫిజియో థెరపిస్టులు అందిస్తున్న సేవలు అభినందనీయం," అని పేర్కొన్నారు. 2025, ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం యొక్క థీమ్ " ఆరోగ్యకరమైన వృద్ధాప్యం ", ఇది బలహీనత మరియు పడిపోవడాన్ని నివారించడంపై ప్రత్యేక దృష్టి పెడుతుందని దీని చేరే దిశగా మరింత సేవలు అందించాలని అన్నారు. ఫిజియో థెరపీ డాక్టర్లను & విద్యార్థుల కార్యకలాపాలను మరింత ప్రోత్సహించే దిశగా ఇందూర్ నగరంలో సొంత భవనానికి తన వంతు సహకారం అందిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు డాక్టర్ జి శివ కుమార్ & ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి ప్రమోద్ కుమార్ & ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ బి సందీప్ కుమార్ & డా. m. కీర్తి & డా. అశ్విని జోషి మరియు డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఫిజియోథెరపీ డాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## జార?ండ్ లో యువకుడి దుర్మరణం

**సూర్య- నవీపేట్**



మండలనికి చెందిన యువకుడు జార?ండ్ రాష్ట్రంలో ఉద్యోగం చేస్తూ ప్రమాదవశత్తు జలపాతంలో గల్లంతైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే. అబ్బాపూర్ (బి) గ్రామానికి చెందిన సబావత్ శ్రీహరి (20) సుమారు సంవత్సరం క్రితం తపాల శాఖలో ఉద్యోగం సంపాదించాడు. జార?ండ్ రాష్ట్రంలో పశ్చిమ సింగ్ బూమ్, చక్రధర్ పూర్ పరిధిలో గల ఓటడిరి బ్రాంచ్ ఆఫీసులో పోస్టల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడు. సెలవు దినం కావడంతో ఆదివారం సాయంత్రం కాలక్షేపం కొరకు స్నేహితులతో కలిసి చక్రధర్ పూర్ జలపాతం వద్ద స్నానం చేయడానికి వెళ్లాడు. స్నానాలు చేస్తుండగా ఒక్కసారి జలపాతం ప్రవాహం పెరగడంతో కొట్టుకుపోయి మరణించాడు. స్నేహితుల ద్వారా విషయం తెలుసుకున్న అక్కడి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని జలపాతం లో కొట్టుకుపోయిన శ్రీహరి కోసం గాలింపు చర్యలు చేపట్టి సోమవారం మృతదేహాన్ని బయటకు తీసి పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి పోస్టుమార్టంకు తరలించారు. చేతికంది వచ్చిన కుమారుడు కళ్ళముందే విగతాజీవిగా మారడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. అంత్యక్రియలు మంగళవారం అబ్బాపూర్ (బి) గ్రామంలో నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## 6000 పెన్షన్ కొరకై వికలాంగుల కలెక్టరేట్ ముట్టడి

### - ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలి

**సూర్య కామారెడ్డి టౌన్**




కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దివ్యాంగులు ధర్నా చేపట్టారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ. 6000 పెన్షన్ మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. CM రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కలెక్టర్ కార్యాలయంలోకి దూసుకెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షురాలు లక్ష్మి, సాయిలు, సాయిరాం , శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు, పోలీసులు కలుగజేసుకొని ఆందోళనను అదుపు చేశారు.

## ప్రజావాణికి 114 ఫిర్యాదులు

**సూర్య ఇందూర్**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 114 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గొర్తి ఈశ్వర్ ట్రస్ట్ ఆధ్వర్యంలోపేద విద్యార్థిని విద్యార్థులకు ఆర్థిక సహాయం...!

**సూర్య ఎల్లారెడ్డి**




ఎల్లారెడ్డి నియోజక వర్గంలో నీ నాగిరెడ్డి పేట్, ఎల్లారెడ్డి మండల కేంద్రల్లో గోర్దీశ్వర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గురు నిరుపేద విద్యార్థులకు 45 వేల రూపాయలు అందజేసినట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు గొర్తి ఈశ్వర్ ట్రస్ట్ సభ్యులు , రాజశేఖర్ చౌదరి, ఎస్ ఎన్ మూర్తి, తిరుపతి రెడ్డి, లు మాట్లాడుతూ ఎల్లారెడ్డి లో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కు చెందిన కుమారి నవ్య కు అలాగే, బాలుర ఉన్నత పాఠశాల లో చదువుతున్న దుర్గాప్రసాద్ ,కు నాగిరెడ్డిపేట్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల కు చెందిన మనోజ్ కుమార్ కు గొర్తి ఈశ్వర్ ట్రస్ట్ అధ్వర్యంలో మంగళ వారం,ఒక్కొక్కరికి 15000 చెక్కు లను ట్రస్ట్ సభ్యులు తెలిపారు గొర్తిశ్వర్ ట్రస్టు ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేస్తుందని అలాగే పేద విద్యార్థులకు ఉచితంగా టై బెల్ట్ , యూనిఫాం లు అందచేస్తున్నమని,తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్, తిరుపతి రెడ్డి,తో పాటు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు ఉపాధ్యాయినిలు, తదితరులు పాల్గొన్నారు.



# గణనాథుల నిమజ్జోత్సవానికి భారీ క్రేన్...

- చెరువులో ఎవరు దిగకుండా భారీకేడ్లు, గజయీతగాళ్లఏర్పాట్లు
- అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించిన ఆర్డీవో పార్థసింహారెడ్డి
- గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిన సీఐ దొరవారి రాజారెడ్డి





**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో పెద్ద చెరువు వద్ద గణనాథుల నిమజ్జనోత్సాహం కు అన్ని శాఖల అధికారులు గణేష్ నిమజ్జనానికి పెద్ద చెరువు వద్ద భారీ కేడ్లు నిర్మించి, భారీ క్రేన్ ను, ఫైర్ ఇంజన్, గజ ఈతగాళ్లను, ఆయా శాఖల అధికారులు ఏర్పాట్లు చెయ్యగా పురవీధుల్లో మున్సిపల్ కార్యాలయ వార్డు ఇన్చార్జిలను మున్సిపల్ సిబ్బందిని ఏర్పాటు చేశారు.ఆదివారం నిమజ్జన సందర్భంగా ఆర్డిఓ పార్థసింహారెడ్డి పెద్ద చెరువు వద్దకు వెళ్లి పర్యవేక్షించారు, ఆయా గణపతి మండపాల నిర్వాహకుల కు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని మున్సిపల్ కమిషనర్ మహేష్కు ఆర్డీవో పార్థసింహారెడ్డి పలు సూచన లు చేశారు. ఎల్లారెడ్డి పట్టణ పురవీధుల్లో, ప్రధాన రహదారి పై గణనాథులకు ఎలాంటి ఆటంకాలు జరగ కుండా,ప్రధాన రహదారి పై ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా చూడాలని ఆర్డిఓ పార్థసింహారెడ్డి సీఐ దొరవారి రాజారెడ్డి తో మాట్లాడారు. గణనాథుల నిమజ్జనాన్ని దృష్టిలో పెట్టుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పురవీధుల్లో ప్రధాన రహదారిపై గట్టి పోలీసు బందువస్తు నిర్వహిం చినట్లు ఆయన తెలిపారు తొమ్మిది రోజులపాటు వివిధ ప్రాంతాల్లో, వార్డులలో, ఘనమైన పూజలందుకున్న గణనాథుల శోభా యాత్ర కు తరలివచ్చిన చుట్టూ పక్కల గ్రామాల భక్తకోటి ఆనందోత్సాహాలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాలుగా చర్యలు తీసుకున్నా మని సీఐ దొరవారి రాజారెడ్డి తెలిపారు, గణేష్ మండపాల నిర్వాహకులు, ఆడుతూ పాడుతూ ఎట్టకేలకు గణనాథులను గంగమ్మ ఒడికి చేర్చారు.మహాగణపతుల నిమజ్జన వేడుకలు, మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు గణనాథుల నిమజ్జనోత్సవం ముగిశాయి. 15,నుండి18 అడుగుల గణనా థుల విగ్రహాలు పూర్తిగా నీటిలో మునిగిపోయేలా భారీ క్రేన్ సహాయంతో. నిమజ్జనాన్ని పూర్తి చేశారు పరిపూర్ణమైన నిమజ్జనాన్ని కనులారా వీక్షించిన భక్తులు గొప్ప అదృష్టంగా భావించారు. వేలాదిమంది భక్తజనులు తరలిరాగ మండపాల నిర్వాహకులు గణనా

థులను ఏట్టకే లకు గంగమ్మ ఓడీలోకి చేర్చారు. ఈ కార్య క్రమంలో తహసిల్దార్ ప్రేమ్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ కర్ణం శ్రీనివాస్, గిర్ధవార్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది, పురపాలక కమి షనర్ మహేష్, పురపాలక శాఖ సిబ్బంది, సీఐ దొరవారి రాజారెడ్డి, ఎస్సై బొజ్జ మహేష్, పోలీసు సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ మహేష్, అగ్నిమాపక శాఖ అధికారి వినోద్ కుమార్, అగ్నిమాపక సిబ్బంది, విద్యుత్ డి ఈ విజయ సారథి, తో పాటు విద్యుత్ సిబ్బంది, తదితర శాఖల అధికారులు గణనాథుల నిమజ్జనంతో ఊపిరి పీల్చుకున్నారు.

## గణేష్ నిమజ్జనానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు..!

**- ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ దొరవారి రాజా రెడ్డి**

**సూర్య ఎల్లారెడ్డి**

గణనాథుల నిమజ్జనం శాంతియుతంగా, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా గణేష్ నిమజ్జనం జరిగినందుకు ఎల్లారెడ్డి పోలీస్ తరఫున, గణేష్ మండపాల నిర్వాహకులకు ఎల్లారెడ్డి మండల, పట్టణ ప్రజలందరికీ పేరు పేరు నా కృతజ్ఞతలు తెలిపారు రెవెన్యూ, పురపాలక, విద్యుత్ శాఖ, అన్ని శాఖల అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు ఎల్లారెడ్డి పోలీసులు తెలిపారు .

మీ భక్తి, క్రమశిక్షణ, సహకారం తో పాటు మా పోలీస్ సిబ్బంది యొక్క కృషి, కట్టుదిట్టమైన ఏర్పాట్ల వలన గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా, శాంతియుతంగా, ఆనందభరితంగా పూర్తయింది. ఈ విజయవంతమైన నిర్వహణలో భాగమైన మండప నిర్వాహకులు, వాలంటీర్లు, ప్రజలందరికీ, ముఖ్యంగా మా పోలీస్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదములు. తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సిఐ రాజారెడ్డి, ఎస్సై బోజ్జా మహేష్,తో పాటు ఎల్లారెడ్డి పోలీసులు పాల్గొన్నారు











# ఉత్తమ ఉపాధ్యాయులను శాలువా తో సన్మానించిన ఆర్డివో పార్థసింహారెడ్డి

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను ఆర్డిఓ పార్థసింహా ఒడ్డి, ఎంఈఓ లింగాపురం రాజులు శాలువాలతో సన్మానించి పూలమాలలతో ఘనంగా సత్కరించా రు. సోమవారం ఎల్లారెడ్డి పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్స వం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో పార్థసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మండలం నుంచి సురేష్ గౌడ్ స్కూల్ అసిస్టెంట్ మత్తమాల, ఏం. రాధిక స్కూల్ అసిస్టెంట్ జెడ్పిహెచ్ఎస్ గండిమాసానిపేట్, కె. సంధ్య ఎస్ జి టి ఎంపీపీఎస్ కళ్యాణి, షాకీర్ ఎస్జిటి ఎంపిపిఎస్ మీసంపల్లి , సవాయి సింగ్ ఎస్జిటి ఎంపిపిఎస్ కొత్తపల్లి, శివకుమార్ ఎస్జిటి ఎంపీపీఎస్ సోమార్పేట్, విజయ్ కుమార్ ఎస్ జి టి జెడ్పిహెచ్ఎస్ అడవిలింగల్, వినయ్ కుమార్ ఎస్జీటీ ఎంపీపీఎస్ మాచాపూర్, గాంధీ పి జి టి ఆదర్శ పాఠశాల ఎల్లారెడ్డి, స్రవంతి సి ఆర్ టి కేజీబీవీ ఎల్లారెడ్డి లు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయగా వీరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయిన్లు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇండ్ల పురోగతి,సాని స్టేషన్లపై సమావేశం

**సూర్య,లింగంపేట్**



ఇందిరమ్మ ఇండ్లను స్పీడ్ చేయాలని లింగంపేట్ ఎంపీడీవో నరేష్ కార్యదర్శిలకు సూచించారు. సోమవారం లింగంపేట్ మండల పరిషత్ కార్యాలయంలో ఆయన పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మొన్న కురిసిన వర్షాలకు గ్రామాల్లో చెత్తా చెదారంతో మురికి కాలువలు నిండి పోయాయని సానిటేషన్ ఎప్పటి కప్పుడు శుభ్రం చేయించాలన్నారు.గ్రామాల్లో రోడ్లపై ఇంటి పరిసరల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా గ్రామస్తులకు అవగాహన కల్పించాలని అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు చేపట్టాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ మలహరి,రెవిన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్,వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

## గురువులే దేశానికి మార్గదర్శకులు

**సూర్య- బిక్కనూర్**



గురువులే దేశానికి మార్గదర్శకులని, మండలంలోని జంగంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గుండా రాజు అన్నారు. గ్రామానికి చెందిన ముదాం స్వామి ఇటీవల రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా సోమవారం రాత్రి స్వామిని గ్రామస్తులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

## లింగంపేటలో ఘనంగా మిలాద్ ఉన్ నబి

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలో ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబిని ఘనంగా నిర్వహించారు. శు క్రవారం గ్రామంలో మిలాద్ ఉన్ నబి పురస్కరించుకొని మైనార్టీ సోదరులు ప్రధాన వీధుల గుండా ర్యాలీతో జామి మసీద్ నుండి బస్టాండ్ ప్రాంతంలో ఉన్న ఖాదిర్య మజీద్ వరకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం జామి మసీదులో విందు భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు,ముస్లిం పెద్దలు,యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్,ఓటర్ల జాబితా పై సమావేశం

**- ఎంపీడీవో నరేష్**

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల పరిషత్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీలతో సోమవారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో నరేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్, ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు ఉంటే తెలియచేయాలన్నారు.ఎలాంటి అభ్యంతరాలు లేనట్లయితే ఈనెల 10 న పోలింగ్ స్టేషన్,ఓటర్ల జాబితాలను ఫైనల్ లీస్టును ప్రకటిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ మలహరి,సూపర్డెంట్ పవన్,వివిధ రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## కార్యాలయాలను ముట్టడించిన బిజెపి నాయకులు

**సూర్య భీమ్గల్**




భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పురపాలక సంఘం, తహశీల్దార్ కార్యాల యలను ముట్టడించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు కనికరం మధు మాట్లాడుతూ పట్టణంలో మెయిన్ రోడ్ ప్రక్కన కూరగాయలు, పండ్ల విక్రయ బండ్ల వల్ల పట్టణ ప్రజలకు,దుకాణదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే పాత తహసీల్దార్ ఆఫీస్ కి తరలించి ప్రజల సమస్యలను తీర్చాలని అన్నారు.అలాగే పట్టణ ప్రజల చిరకాల కోరిక పోస్ట్ ఆఫీస్ ఎంపీ అరవింద్ ఆధ్వర్యంలో బాల్కొండ బీజేపీ ఇంచార్జి మల్లికార్జున్ రెడ్డి చొరవతో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని కానీ అధికార పార్టీ నిర్లక్ష్యంగా కారణంగా పనులు మొదలుకావడం లేదని అన్నారు.తక్షణమే ప్రభుత్వ భూమిని పోస్ట్ ఆఫీస్ శాఖకి అప్పగించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ యోగేశ్వర్ నర్సయ్య, లక్ష్మణ్ గౌడ్ ,సంధ్య రాజు,పతని ప్రవీణ్,నీలం గంగాధర్,రాగి అజయ్ తదితరులు పాల్గొన్నారు.